క్లుప్తంగా

డీసీఎంఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



డీసీఎంఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ మోపిదేవి

రేపల్లె: జిల్లా కో–ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం రాజ్య సభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు తన నివాసంలో ఆవిష్కరించారు. డీసీఎంఎస్ చైర్మన్ యార్లగడ్డ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు యార్లగడ్డ మదన్‌మోహన్, ప్రసాదం వాసుదేవ, మోపిదేవి రాజీవ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్...



ఎస్టీయూ క్యాలండర్లు ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో ఎలీషాబాబు

కర్లపాలెం: ప్రభుత్వ పాఠశాలలను బ బలోపేతం చేయాలని ఎంపీడీవో ఎ.ఎలీషాబాబు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘానికి సంబంధించిన డైరీ, క్యాలెండర్లను ఎంపీడీవో, ఎంపీపీ యారం వనజ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నాడు నేడు పథకంతో ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్టీయూ మండల అధ్యక్షుడు పి.పరిశుద్ధరావు, కార్యదర్శి గుడారు అంకయ్య, సభ్యులు సుబ్బారావు, ఆదినారాయణ, ఏసుదాసు, వెంకటేశ్వర్లు, సుభానీ నాగరాజు, తదితరులు ఉన్నారు.

మద్యం మత్తులో వివాదం : వ్యక్తి మృతి

పట్నంబజారు: మద్యం మత్తులో జరిగిన వివాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన నగరంలో చోటు చేసుకుంది. కొత్తపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కేవీపీకాలనీకి చెందిన రాయ మణికంఠ (25) హోటళ్లలో పనిచేస్తూ జీవనం సాగిస్తుంటాడు. వ్యసనాలకు బానిసగా మారిన అతడు ఇంటికి వెళ్లకుండా నిత్యం రోడ్లపైన ఉంటుంటాడు. ఈ క్రమంలో గతనెల 31వ తేదీ రాత్రి మద్యం తాగి జీజీహెచ్ పక్కన ఉన్న బస్‌స్టాప్‌లో నిద్రించాడు. ఈక్రమంలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులతో వివాదం జరిగింది. దీంతో ఆ ఇద్దరు కలిసి పక్కనే ఉన్న రాళ్లు తీసుకుని మణికంఠ తలపై తీవ్రంగా కొట్టి గాయపరిచడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. నిందితుల కోసం గాలిస్తున్న తెలిపారు.

గ్రూప్–2 అభ్యర్థులకు ర్యాంకర్లతో అవగాహన

గుంటూరు ఎడ్యుకేషన్: టీఎస్‌పీఎస్సీ త్వరలో నిర్వహించనున్న గ్రూప్–2 పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు యువ గ్రూప్–2 ర్యాంకర్లతో ఉచిత అవగాహన తరగతుల్ని ఈనెల 4 నుంచి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ పి. కృష్ణప్రదీప్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ గ్రూప్–2 అధికారులు ఎస్.రాజు (ఎంపీవో), ఆనంద్‌కుమార్ (ఏసీటీవో), సాయి స్ఫూర్తి (ఏఎస్‌వో), శాలిని (ఏసీటీవో), శ్రీలతా రెడ్డి (ఏఎంవీఐ) తదితరులు పాల్గొనే సదస్సులో పాలిటీ, చరిత్ర, తెలంగాణ మూవ్‌మెంట్, సోషల్ స్ట్రక్చర్ తదితర సబ్జెక్టులపై విశ్లేషణాత్మక అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. గ్రూప్–2కు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని.వివరాలకు 91332 37733, 040–35052121 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

6న గ్రూప్–1 ప్రిలిమినరీ ఉచిత ఆన్‌లైన్ నమూనా పరీక్ష

గుంటూరు ఎడ్యుకేషన్: ఏపీపీఎస్సీ గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్షకు సన్నద్ధమతున్న అభ్యర్థులకు 6న ఉచిత ఆన్‌లైన్ నమూనా పరీక్ష నిర్వహిస్తున్నట్లు పొన్నూరు రోడ్డులోని టార్గెట్ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ అన్నపురెడ్డి ఉషారాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు జనరల్ స్టడీస్ పేపర్–1, మధ్యాహ్నం పేపర్–2 మోడల్ పరీక్షలు ఆన్‌లైన్ ద్వారా జరుగుతాయని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు గ్రూప్–1 హాల్ టికెట్, మొబైల్ నంబరుతో తమ వివరాలు నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. వివరాలకు 9030562728, 9440989629 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

10న దుకాణాల వేలం

తెనాలి: దేవదాయ, ధర్మదాయ శాఖ పరిధిలో స్థానిక బోసురోడ్డులోని కాకుమాను శంకరుని ధర్మసత్రానికి చెందిన 12, 14 దుకాణాలను మూడేళ్ల అద్దె లైసెన్సుతో సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించనున్నారు. దేవదాయ అధికారుల సమక్షంలో ఈనెల 10వ తేదీ ఉదయం 11 గంటలకు జరిగే ఈ వేలంలో పాల్గొనవచ్చని ఈఓ పానకాలరావు తెలిపారు.

ఆలయాల్లో నూతన సంవత్సర ప్రత్యేక పూజలు



రేపల్లె: ప్రత్యేక అలంకరణలో బూరుగులమ్మ



రేపల్లె: బూరుగులమ్మవారిని దర్శించుకొన్న భక్తులు



రేపల్లె: సాయినాథుని ఆలయంలో ప్రత్యేక పూజలు



పిట్టలవానిపాలెం: ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న మహిళలు

రేపల్లె రూరల్: నూతన సంవత్సరం సందర్భంగా నియోజకవర్గంలోని పలు దేవాలయాలు ఉదయం నుంచి భక్తుల తాకిడితో కళకళలాడాయి. రేపల్లె పట్టణంలోని ఆలయాలలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైలు పేటలోని సాయినాథ, ఓల్డ్ టౌన్‌లో గ్రామ దేవత బూరుగులమ్మ అమ్మవారు, ఉమా మహేశ్వరస్వామి, స్వయం భూ రామలింగేశ్వరస్వామి ఆలయాలలో అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయాల కమిటీల సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అలాగే సోమవారం ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని పట్టణంలోని పలు వైష్ణవాలయాలను సిద్ధం చేశారు. ఉప్పూడి రోడ్డులోని శ్రీ లక్ష్మీ గోదా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయం, రైలుపేటలోని పట్టాభిరామస్వామి ఆలయం, ఓల్డ్ టౌన్‌లోని వేణుగోపాలస్వామి ఆలయం వేడుకలకు ముస్తాబయ్యాయి. భక్తులు వేకువజామునే ఉత్తర ద్వార దర్శనం చేసుకునేందుకు వీలుగా ఆయా ఆలయాల కమిటీల సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

ప్రత్యేక ప్రార్థనలు..

పిట్టలవానిపాలెం: నూతన సంవత్సరం సందర్భంగా క్రైస్తవులు శనివారం రాత్రి చర్చిల్లో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు కొనసాగాయి. పాస్టర్లు మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో ఆపదలో ఉన్న వారిని, నిరుపేదలను ఆదుకుని ప్రతి ఒక్కరూ దేవుని కృప పొందాలని సూచించారు. ప్రజల అభ్యున్నతి కోసమే లోక రక్షకుడు జన్మించాడని తెలిపారు.

ఈ ఏడాది అంతా అభాగ్యులను కాచి కాపాడాలని దేవుడికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రత్యేక ప్రార్థనలలో పాస్టర్లు, నిర్వాహకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

నూతన ఆలోచనలు, లక్ష్యాలతో ముందుకు సాగాలి

- ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు
- ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర వేడుకలు
- కేరింతలతో యువత.. బాధ్యతగా నాయకుల సంబరాలు
- కిటకిటలాడిన ఆలయాలు, ప్రార్థనా మందిరాలు



రేపల్లె: కేక్ కట్ చేస్తున్న ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు

రేపల్లె: నూతన సంవత్సర వేడుకలను రేపల్లెలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గతంలో కంటే భిన్నంగా పట్టణ ప్రజలు ఎక్కువ శాతం ఇంటి వద్దనే ఉంటూ కుటుంబ సభ్యుల మధ్యనే వేడుకలు చేసుకున్నారు. యువత కేరింతలు, బాణ సంచా పేలుళ్లతో సందడిగా వేడుకలు చేసుకొన్నారు. గత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ కొత్త ఆలోచనలు, లక్ష్యాలతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు పేర్కొన్నారు. పట్టణంలోని ఉప్పూడి రోడ్డులో ఉన్న తన నివాసంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కేక్ కట్‌చేసి నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. బంగారు భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ ముందుకు నడవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి, మార్కెట్‌యార్డు చైర్మన్ గడ్డం కోటేశ్వరమ్మ, మున్సిపల్ చైర్మన్ కట్టా మంగ, వైస్ చైర్మన్‌లు గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, తూనుగుంట్ల కాశీ విశ్వనాథ గుప్త, కౌన్సిలర్‌లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, కో–ఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఎంపీ మోపి దేవిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ కట్టా మంగ, రావి అనంతవరం గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జునరావు, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో జగన్నాథం పార్థసారథి, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ మురళీ కృష్ణ, సీఐటీయూ కార్యాలయంలో మణిలాల్, సీపీఐ కార్యాలయంలో పి.నాగాంజనేయులు కేక్‌ను కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

బాపట్ల నియోజకవర్గ అభివృద్ధే ఏకైక అజండా

– ఎమ్మెల్యే కోన రఘుపతి



ఎమ్మెల్యే కోన రఘుపతికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న అభిమానులు

బాపట్ల: బాపట్ల నియోజకవర్గ అభివృద్ధే ఏకైక అజండాగా ముందుకు పోదామని ఎమ్మెల్యే కోన రఘుపతి పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా తన నివాసంలో కేక్ కట్ చేసి, వేడుకలను ఆయన ఆదివారం నిర్వహించారు. నియోజకవర్గం నుంచి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు భారీగా చేరుకుని కోన రఘుపతికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బాపట్ల జిల్లా ఏర్పడిన తర్వాత తొలి నూతన సంవత్సరంలో రెట్టించిన ఉత్సాహంతో ప్రజలు వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. బాపట్ల జిల్లా కావడంతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని, పేదల సొంతింటి కల నెరవేరిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు నరాలశెట్టి ప్రకాశరరావు, కోకి రాఘవరెడ్డి, దొంతిబోయిన సీతారామిరెడ్డి, షేక్.బాజీ, సీనియర్ నాయకులు చేజర్ల నారాయణరెడ్డి, ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గొర్రుముచ్చు పుష్ప రాజ్యం, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ కొక్కిలిగడ్డ చెంచయ్య, షేక్.సయ్యద్ పీర్, వేల్పుల మీరాభి, ఇట్టా జ్యోతి తదితరులు ఉన్నారు. అలాగే.. ఎమ్మెల్యే కోన రఘుపతికి మున్సిపల్ కమిషనర్ ఎం.భానుప్రతాప్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. టౌన్‌ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కొండయ్య, డీఎస్పీ ఎ.శ్రీనివాసరావు , సీఐలు వేణుగోపాల్‌రెడ్డి, పి.కృష్ణయ్య, ఎస్సైలు రఫీ, వెంకటప్రసాద్ సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి వడ్డిముక్కల డేవిడ్, మార్కెట్ యార్డు చైర్మన్ గవిని కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రార్థనలో రాష్ట్ర సమాచార కమిషనర్



కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న పాస్టర్లు

బాపట్ల అర్బన్: రక్షణ సైన్యం సెంట్రల్ కోర్ ప్రార్థనా మందిరంలో జరిగిన నూతన సంవత్సర వేడుకలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ ప్రత్తిపాటి శామ్యూల్ జోనాతన్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొట్టమొదటిసారిగా స్వగ్రామమైన బాపట్లకు విచ్చేశారు. సెంట్రల్ కోర్ సంఘ పెద్దలు గేరా బెనర్జీ మీనన్, కాగిత సుందరదాస్, ఆర్యా కొర్నేలి, చంద్రహాస్, దొర్కా సత్యవతి, మేకతోటి శరత్ ప్రవీణ్ రాజకుమార్, రూబెన్ ఆయనకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. సంఘ కాపరి కెప్టెన్ వి.శేఖర్,కెప్టెన్ వి.రజని ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆశీర్వచనలు అందించారు. ఈ సందర్భంగా శామ్యూల్ జోనాతన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తనపై ఉంచిన నమ్మకానికి నిలబెట్టుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డీఓ గంధం రవీంద్ర, తహసీల్దార్ కవిత, పోలీస్ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పాత కక్షల నేపథ్యంలో ఇద్దరిపై దాడి



రేపల్లె రూరల్: పాత కక్షల నేపథ్యంలో ఇరువురిపై దాడి చేసిన ఘటన మండలంలోని పేటేరు గ్రామంలో ఆదివారం జరిగింది. ఎస్ఐ అబ్దుల్ రజాక్ వివరాల మేరకు.. పేటేరు గ్రామానికి చెందిన పుసులూరి వెంకటేష్, పుసులూరి విజయ్‌పై అదే గ్రామానికి చెందిన చిలుమూరి విజయ్ కుమార్ మరో యువకుడితో కలిసి బ్లేడుతో దాడిచేసి గాయపరిచాడు. స్థానికులు గమనించి, గాయపడిన వెంకటేష్, విజయ్‌ను ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయ్‌ను గుంటూరు వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు. పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

పింఛన్ల పెంపుతో లబ్ధిదారులకు ఆర్థిక భరోసా

- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్ మంజూరు
- రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున



నూతన ఫించన్ నగదు అందజేస్తున్న మంత్రి నాగార్జున, ఆప్కో చైర్మన్ మోహన్‌రావు

కొల్లూరు : పింఛన్ నగదు పెంపు, కొత్త పింఛన్ల మంజూరుతో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పించి, బాసటగా నిలిచిందని రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున పేర్కొన్నారు. ఆదివారం కొల్లూరు పంచాయతీ కార్యాలయం వద్ద నూతన, పెంచిన పింఛన్ల నగదును ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో అర్హతున్నా.. పింఛన్లు పొందాలంటే నానా అగచాట్లు పడాల్సి వచ్చేదన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అర్హతున్న ప్రతి ఒక్కరికీ పింఛన్ వచ్చేలా..పారదర్శకంగా వ్యవహరిస్తున్నారని కొనియాడారు. టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల పేరుతో తమ పార్టీ వారికే పింఛన్లు ఇచ్చారని వివర్శించారు. సీఎం జగన్ నేతృత్వంలో కుల, మత, రాజకీయ, ప్రాంతాల వ్యత్యాసం లేకుండా..అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ..ఠంచనుగా..1వ తేదీ పింఛను నగదు గడప వద్దకే వలంటీర్లు అందజేస్తున్నారని తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకుని నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందజేయాలన్న కృత నిచ్చయంతో తాను కూడా పనిచేస్తున్నానని మంత్రి స్పష్టం చేశారు. టీడీపీ ప్రభుత్వంలో ప్రజలకు ఉపయోగపడే పథకం ఏం చేపట్టారో చెప్పుకోలేని దుస్థితిలో ఆ పార్టీ నాయకులున్నారని దుయ్యబట్టారు. ప్రజల అవసరాలు తెలుసుకుని వారి సంక్షేమం కోసం పనిచేస్తున్నది ఏకైక వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనన్నారు. మరో ముఖ్య అతిథి ఆప్కో చైర్మన్ మోహన్‌రావు మాట్లాడుతూ, పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పథకాలను అమలు చేస్తూ పరిపాలన కొనసాగిస్తుంటే ప్రతిపక్ష టీడీపీ పేద ప్రజల అభివృద్ధిని అడ్డుకోవడానికి దుష్ప్రచారాలు చేస్తుందని విమర్శించారు. కొల్లూరు మండలంలో నూతనంగా మంజూరైన 270 ఫించన్ల తోపాటు, పెంచిన పింఛన్ల నగదును లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కమ్మెల నాంచారమ్మ, జడ్పీటీసీ సభ్యుడు చొప్పర సుబ్బారావు, వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు బుల్లా నవరత్నం, సుగ్గున అశోక్, అమిరిశెట్టి శ్రీధర్, ఇంటూరి ప్రవీణ్, పాలిమట్ల ఆనంద్, మురాల నాగలక్ష్మి, ఎంపీడీఓ ఐ.సత్యనారాయణరావు, ఈఓ బి.మల్లికార్జున, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

భట్టిప్రోలులో పింఛన్ల పంపిణీ

భట్టిప్రోలు: నూతన సంవత్సరం రూ.2750ల చొప్పున లబ్ధిదారులకు ఆదివారం వలంటీర్లు పింఛన్లు అందజేశారు. మండలంలోని 12 సచివాలయాల పరిధిలో పెంచిన పింఛన్లను పంపిణీ చేశారు. భట్టిప్రోలు మండలంలో నూతనంగా 330 మందికి కొత్తగా పింఛన్లు మంజూరయ్యాయు. 8,376 మందికి గాను ఆదివారం 6,486 మందికి పింఛన్లు అందచేసినట్లు ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖరరావు తెలిపారు.

మాట నిలబెట్టుకున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే..

పిట్టలవానిపాలెం: సామాజిక పింఛన్లను ఆదివారం ఎంపీటీసీ సభ్యులు చల్లాపల్లి విజయరాజు, గ్రామ ఉప సర్పంచ్ చేబ్రోలు వీరయ్య వలంటీర్లతో కలిసి పంపిణీ చేశారు. పెంచిన నగదుతో కలిపి రూ.2,750ల పింఛన్‌ను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మాట నిలబెట్టుకున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు.

మాట ఇస్తే తప్పని సీఎం జగన్

కర్లపాలెం: మాట ఇస్తే ఎన్ని కష్టాలు ఎదురైనా తప్పని నేత సీఎం జగన్ అని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పందరబోయిన సుబ్బారావు, జెడ్పీటీసీ సభ్యుడు పిట్ల వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. కర్లపాలెం పంచాయతీ ఎంవీ రాజుపాలెంలో ఆదివారం సామాజిక పింఛన్ల పంపిణీ వారోత్సవాల్లో పాల్గొని, పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రూ.2, 500లు ఉన్న పింఛన్‌ను రూ.250లు పెంచి ఈ నెల నుంచి లబ్ధిదారులకు ఇస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బుద్ధాం సొసైటీ అధ్యక్షుడు ఆట్ల రామచంద్రారెడ్డి, వైఎస్సార్ సీపీ యూత్ విభాగం మండలాధ్యక్షుడు యల్లావుల ఏడుకొండలు, ట్రేడ్ యూనియన్ మండల కన్వీనర్ ఆట్ల నాగేశ్వరరెడ్డి, నాయకులు పరమానందకుమార్, శివారెడ్డి, హరిబాబురెడ్డి, శ్రీనివాసరెడ్డి, పోలిరెడ్డి పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..



శంకరరావు దంపతులను సత్కరిస్తున్న బీసీ సంఘ నాయకులు

నిజాంపట్నం: నూతన సంవత్సరంలో ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు ఆకాంక్షించారు. మండలంలోని బొర్రావారిపాలెంలోని ఆయన స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. పలు జిల్లాల నుంచి బీసీ సంఘ నాయకులు, అభిమానులు తరలి వచ్చి శంకరరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాది కేసన రామస్వామి, కాగితాల సుబ్బారావు, కొపనాతి నాగబాబు, జగదీష్, సోమేష్, కేసన సోమయ్య బీసీ సంఘ నాయకులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర కోలాహలం

బాపట్ల అర్బన్: నూతన సంవత్సరం సందర్భంగా నాయకుల ఇళ్ల వద్ద కోలాహలం నెలకొంది. మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి నివాసంలో శుభాకాంక్షలు తెలియజేసేందుకు నాయకులు, అభిమానులు ఆదివారం తరలివచ్చారు. గాదె మధుసూదనరెడ్డి, మోదుగుల బసవ పున్నారెడ్డి, జిట్టా శ్రీనివాసరావు, అల్లం గోపికృష్ణ, గిరిజారాణి తదితరులు ఉన్నారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వేగేశన్న నరేంద్ర వర్మరాజు నివాసం వద్ద ఆ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు నివాసం వద్ద పుట్టిన రోజు వేడుకలు జరిగాయి.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నగరం: నూతన సంవత్సర వేడుకలను మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య నూతన సంవత్సర కేక్‌ను కట్‌చేసి, శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎంపీపీ శ్రీకృష్ణయ్యను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తహసీల్దారు ఎం.శ్రీనివాసరావు, ఎంపీడీఓ ఎస్.రాధా రమణ, రేపల్లె రూరల్ సీఐ శివశంకర్, పలు శాఖల అధికారులు శుభకాంక్షలు తెలిపారు.

ఎంపీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

కర్లపాలెం: నూతన సంవత్సర వేడుకలు ఆదివారం మండలంలో ఘనంగా జరిగాయి. ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు ఎంపీపీ యారం వనజకు, ఎంపీడీవో ఎలీషాబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్ సీపీ కర్లపాలెం మండల అధ్యక్షుడు సీతారామిరెడ్డి స్వగృహంలో జరిగిన నూతన సంవత్సర వేడుకలలో పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. సీతారామిరెడ్డికి బొకేలందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రెవెన్యూ సిబ్బంది తహసీల్దార్ కేశవనారాయణరావుకు శుభాకాంక్షలు తెలిపారు.

నూతన సంవత్సరానికి ఘన స్వాగతం

భట్టిప్రోలు: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ నూతన సంవత్సర వేడుకలను శనివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. అర్ధరాత్రి చర్చిలు, ప్రధాన కూడళ్లలో యువకులు నృత్యాలతో హల్‌చల్ చేశారు. మహిళలు ఇళ్ల ముందు రంగవల్లులు తీర్చిదిద్దారు. వైఎస్సార్ సీపీ నాయకులు పలు గ్రామాలలో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జునకు ఫ్లెక్సీల ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక క్రీస్తు లూథరన్ సంఘం దేవాలయంలో న్యూ ఇయర్ సందర్భంగా రెవరెండ్ దాసరి రవీంద్ర వర్మ కేక్‌ను కట్ చేశారు. మంత్రి నాగార్జునను గుంటూరు క్యాంప్ కార్యాలయంలో ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖరరావు, వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్యశాస్త్రి, భట్టిప్రోలు సర్పంచ్ దారా రవి కిరణ్మయి, సూరేపల్లి భట్టిప్రోలు పీఏసీఎస్ చైర్‌పర్సన్‌లు గోవర్ధనగిరి శేషాచల శ్రీనివాసరావు(చినబుజ్జి), గుమ్మడి సాంబశివరావు, మాజీ సర్పంచ్ మోర్ల సత్యన్నారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు మంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు.

గ్రామాల్లో నూతన సంవత్సర సందడి

పిట్టలవానిపాలెం: నూతన సంవత్సర వేడుకలను మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు, వివిధ పార్టీల నాయకులు ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ షేక్ బాజి కేక్‌ను కట్ చేశారు. అధికారులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె.పద్మజ, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ లావణ్య ఉన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు ఎంపీపీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే గ్రామాల్లో గృహాల ముందు రంగవల్లులను అందంగా తీర్చిదిద్దారు. 2022 కు గుడ్ బై చెబుతూ 2023కు స్వాగతం పలుకుతూ వేసి ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

వీల్‌చైర్ అందజేత

తెనాలిటౌన్: కొలకలూరు గ్రామం కొమ్మమూరు కాల్వ కట్టపై నివసిస్తున్న దివ్యాంగురాలు ఈగ రాములమ్మకు రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు నూతన సంవత్సరం సందర్భంగా వీల్ చైర్‌ను అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షులు శివ, జిల్లా అధ్యక్షుడు కె.సునీల్ సందీప్, ఏపీయుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు షేక్ నాగూర్ మీరా పాల్గొన్నారు.

నిరు పేదలకు వస్త్రాల పంపిణీ

గుంటూరు మెడికల్: అల్పినా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం నాయుడుపేట గార్బేజ్ డంపింగ్ యార్డు వద్ద ఉన్న నిరుపేదలు వంద మందికి నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ట్రస్టు సభ్యులు సీహెచ్.అరవింద కుమారి రూ. 10వేలు, డాక్టర్ అంచా శ్రీనివాసన్ రూ. 5వేలు, ఫరీద్ అహ్మద్ రూ. 2వేలు విరాళాలు అందించినట్లు ట్రస్టు నిర్వాహకులు జాలాది సెల్వరాజ్ తెలిపారు.

వంద మందికి ఉచిత వైద్య పరీక్షలు



కర్లపాలెం: దీర్ఘకాలిక రోగులు వైద్యుల సలహాల మేరకు మందులు వాడాలని ప్రముఖ మధుమేహ వైద్యులు చల్లా రామమోహన్‌రావు తెలిపారు. రామకృష్ణ సేవా సమితి లో ఆదివారం పేరలి నరసయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు వంద మంది మధుమేహం, రక్తపోటు రోగులకు వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందజేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు పేరలి బాలకృష్ణమూర్తి సతీమణి గిరిజాకుమారి ఇటీవల మృతిచెందటంతో ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి రామకృష్ణ సేవా సమితి సభ్యులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు టీవీ సుబ్బారావు, వ్యవస్థాపకులు కాటూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.